# SWETCHA GORA EYE BANK


Established by **Vasavya Mahila Mandali**

*Life Member – Eye Bank Association of India*

*Membership No.Inst-L-763*

**Nasthika Kendram, Benz Circle, Vijayawada-520 010 A.P.**

**E-mail:**vasavya@swetchagoraeyebank.org **Ph:**2472370, 9704020303

**Website:**www.swetchagoraeyebank.org



| *Founder President* | *President* | *Secretary* | *Executive Director* |
|---|---|---|---|
| **Chennupati Vidya ExMP** | **Dr B Keerthi** | **G Rashmi** | **Dr G SAMARAM** |


ప్రచురణార్థం

## స్వేచ్ఛా గోరా ఐ బ్యాంక్ అధ్వర్యంలో
## విద్యార్థులకు నేత్రదానంపై పోటీలు

**– విజయవాడ 22 ఆగస్టు 2023**

ఈ నెల 25 నుండి సెప్టెంబరు 8 వరకు దేశవ్యాప్తంగా నిర్వహింపబడుతున్న నేత్రదాన ప్రచార పక్షోత్సవాలలో భాగంగా స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు నేత్రదానంపై హైస్కూల్, కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తోంది. ఆగష్టు 29న వ్యాసరచన (తెలుగు, ఇంగ్లీషు), ఆగష్టు 30న పెయింటింగ్, ఆగస్టు 31న పాటల పోటీలు, సెప్టెంబరు 1న క్విజ్, సెప్టెంబరు 2న స్లోగన్ పోటీలు(తెలుగు, ఇంగ్లీషు) నిర్వహిస్తున్నట్లు స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డా॥జి.సమరం తెలియచేశారు. నేత్రదానంపై జరిగే ఈ పోటీలన్నీ బెంజిసర్కిల్ సమీపంలోని నాస్తికకేంద్రంలోని ఏసి కాన్ఫరెన్స్ హాలులో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమవుతాయని ఆయన తెలియచేసారు. క్విజ్, పాటల పోటీలు మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు నిర్వహించే ఈ పోటీలలోని విజేతలకు సెప్టెంబరు 8న జరిగే ముగింపు సభలో బహుమతులు అందచేస్తామని ఆయన తెలిపారు. విజేతల వివరాలు, ఇతర కార్యక్రమాల వివరాలు స్వేచ్ఛా గోరా ఐ బ్యాంకు ఫేస్‌బుక్ పేజీలోనూ, వెబ్‌సైట్‌లోనూ **www.swetchagoraeyebank.org** పొందుపరుస్తామని తెలియచేసారు. పోటీల వివరాలకు ఫోన్ నెం.9704020303 ను సంప్రదించగలరు.